## శని జాతక చక్రం (Shani Jatakachakram)

శనిగ్రహ దోషము క్రింది విధంగా కనిపిస్తుంది.

మేషంలో నీచపడితే, శత్రు క్షేత్రములో ఉంటే, గోచార రీత్యా లగ్న, షష్టాష్టములో సంచరించేటప్పుడు, జాతక చక్రంలో 1,2,3,4,5,6,7,8,9,10,11,12 ఉన్నా ఏలినాటి శని సమయంలో, శని మహర్దశ, అంతర్దశలలో శత్రుగ్రహాలైన రవి, చంద్ర, కుజలతో కలిసి ఉంటే శని మహర్దశ, అంతర్దశలలో గ్రహశాంతి చేయాలి.

### శనిగ్రహ జపం



**ఆవాహము**

అస్యశ్రీ శనిగ్రహ మహా మంత్రస్య హిళింభి ఋషిః శనైశ్చర

గ్రహోదేవతా! ఉష్టిక్ చంధః! శనైశ్చర గ్రహ ప్రసాద సిద్దర్ధ్యే

శనిపీడా నివారణార్థే శనిమంత్ర జపే వినియోగః

కరన్యాసం

ఓం శమగ్ని - అంగుష్టాభ్యాసం నమః

ఓం అగ్నిభిస్కరత్ - తర్జనీభ్యాం నమః

ఓం విష్ణుశంనస్తపతుసూర్యః - మధ్యమాభ్యాం నమః

ఓం శంవాతః - అనామికాభ్యాం నమః

ఓం వాత్వరపాః - కనిష్టికాభ్యాసం నమః

ఓం అపశ్రిధః - కరతల కరపృష్టాభ్యాసం నమః అంగన్యాసము:

ఓం శమగ్ని: - హృదయాయ నమః

ఓం అగ్నిభిస్కరత్ - శిరసేస్వాహ

ఓం శంనస్తపతుసూర్యః - శిఖాయైవషట్

ఓం శంవాతః - కవచాయహు

ఓం వాత్వరపాః - నేత్రత్రయాయ వౌషట్

ఓం అపశ్రిధ్ర - అస్త్రాయఫట్

ఓం భూర్భువస్సువరోమితి దిగ్బంధం

**ఆదిదేవతాః**

ఇమం యమ ప్రస్తరమాహి సీదాంగి రోభి: పితృభిప్సం విదానః!

అత్వా మంత్రాః కవిసహస్త్వా వహ న్వైనారాజన్ హవిషామదయస్వ!!

ప్రత్యధి దేవతా: ప్రజాపతే సత్వ దేవతాన్యేన్యే విశ్వాజాతాని పరితాబభూవ!

యత్కామాస్తే జుహుమస్తన్నో అస్తువయగ్గౌ శ్యామ పతయోరయీణాం!!

**వేదమంత్రం**

ఓం శమగ్ని రాజ్ఞి భిస్క రచ్ఛన్న స్తపతు సూర్యః శం వాతో వాత్వరపా అపశ్రిధః

శని కవచ స్తోత్రము శనైశ్చరశ్శిరో రక్షేత్! ముఖం భక్తార్తి నాశనః కర్ణౌకృష్ణాంబరః పాతు!

నేత్రే సర్వ భయంకరః!! కృష్ణాంగో నాసికాం రక్షేత్! కర్ణౌ మేచ శిఖండిజ:! భుజౌమే సుభుజః పాతు!

హస్తౌ నీలోత్పల ప్రభః! పాతుమే హృదయం కృష్ణ:! కృక్షిం శుష్కోధర స్తధా:! కటిం మే వికటః పాతు!

ఊరూ మే ఘోర రూపవాన్! జానునీ పాతు దీర్ఘోమే! జంఘేమే మంగళ ప్రభః! గల్ఫౌ గణాకరః పాతు!

పాదౌ మే మంగుపాదకః! సర్వాణిచ మామాచంగాని! పాతు భాస్కరనందనః!

**ఫలశ్రుతి:**

య ఇదం కవచం దివ్యం సర్వ పీదాహరం ణాం పఠతి శ్రద్ధయా యుక్తః! సర్వాన్ కామానవాప్నుయాత్!

శని మంగళాష్టకమ్ మందః కృష్ణవిభస్తు పశ్చిమ ముఖః సౌరాష్టవో కాస్యవః!

నక్రేశో ఘుటన సుహృద్బుధ భ్రుగుర్వైరీంద్వ వక్ష్యాసుతః!! స్థానం పశ్చిమ దిక్ప్రజాపతిర్యమౌదేవౌ ధనస్త్వాసనం!

షట్రష్ట స్శుభకృచ్ఛమీ రవిసుతః కుర్యాత్సదా మంగళం!!

శన్యష్టోత్తర శతమామావళి ఓం శనైశ్చరాయ నమః ఓం శాంతాయ నమః

ఓం శరణ్యాయ నమః ఓం వరేణ్యాయ నమః ఓం సర్వేశాయ నమః

ఓం సౌమ్యాయ నమః ఓం సురవంద్యాయ నమః ఓం సురలోక విహారిణే నమః

ఓం సుఖాసనోవిష్టాయ నమః ఓం సుందరాయ నమః ఓం ఘనాయ నమః

ఓం ఘనరూపాయ నమః ఓం ఘనాభరణధారిణే నమః ఓం ఘనసారవిలేపాయ నమః

ఓం ఖద్యోతాయ నమః ఓం మందాయ నమః ఓం మందచేష్టాయ నమః

ఓం మహనీయగుణాత్మనే నమః ఓం మర్త్యపావనపాదాయ నమః

ఓం మహేశాయ నమః ఓం ఛాయాపుత్రాయ నమః ఓం శర్వాయ నమః

ఓం శ్రతూణీరధారిణే నమః ఓం చరస్థిరస్వభావాయ నమః ఓం చంచలాయ నమః

ఓం నీలవర్ణాయ నమః ఓం నిత్యాయ నమః ఓం నీలాంబసనిభాయ నమః

ఓం నీలాంబరవిభూషాయ నమః ఓం నిశ్చలాయ నమః ఓం వేద్యాయ నమః

ఓం విధిరూపాయ నమః ఓం విరోధాధార భూమయే నమః

ఓం వేదాస్పదస్వాభావాయ నమః ఓం వజ్రదేహాయ నమః ఓం వైరాగ్యదాయ నమః

ఓం వీరాయ నమః ఓం వీతరోగభయాయ నమః ఓం విపత్పరంపరేశాయ నమః

ఓం విశ్వనంద్యాయ నమః ఓం గృద్రహాహాయ నమః ఓం గుధాయ నమః

ఓం కూర్మాంగాయ నమః ఓం కురూపిణే నమః ఓం కుత్సితాయ నమః

ఓం గుణాధ్యాయ నమః ఓం గోచరాయ నమః ఓం అవిద్యామూలనాశాయ నమః

ఓం విద్యావిద్యాస్వరూపిణే నమః ఓం ఆయుష్యకారణాయ నమః ఓం ఆపదుద్దర్త్రే నమః

ఓం విష్ణుభక్తాయ నమః ఓం వశినే నమః ఓం వివిధాగమవేదినే నమః

ఓం విధిస్తుత్యాయ నమః ఓం వంద్యాయ నమః ఓం విరూపాక్షాయ నమః

ఓం వరిష్టాయ నమః ఓం వజ్రాంకుశధరాయ నమః ఓం వరదాయ నమః

ఓం అభయహస్తాయ నమః ఓం వామనాయ నమః ఓం జేష్టాపత్నీసమేతాయ నమః

ఓం శ్రేష్టాయ నమః ఓం అమితభాషిణే నమః ఓం కస్టౌఘనాశకాయ నమః

ఓం ఆర్యపుష్టిదాయ నమః ఓం స్తుత్యాయ నమః ఓం స్తోత్రగమ్యాయ నమః

ఓం భక్తివశ్యాయ నమః ఓం భానవే నమః ఓం భానుపుత్రాయ నమః

ఓం భావ్యాయ నమః ఓం పావనాయ నమః ఓం ధనుర్మందల సంస్థాయ నమః

ఓం ధనదాయ నమః ఓం ధనుష్మతే నమః ఓం తనుప్రకాశ దేహాయ నమః

ఓం తామసాయ నమః ఓం అశేషజనవంద్యాయ నమః ఓం విశేషఫలదాయినే నమః

ఓం వశీకృతజనిశాయ నమః ఓం పశూనాంపతయే నమః ఓం ఖేచరాయ నమః

ఓం ఖగేశాయ నమః ఓం ఘననీలాంబరాయ నమః ఓం కాఠిన్యమానసాయ నమః

ఓం అరణ్యగణస్తుత్యాయ నమః ఓం నీలచ్ఛత్రాయ నమః ఓం నిత్యాయ నమః

ఓం నిర్గుణాయ నమః ఓం గుణాత్మనే నమః ఓం నిరామయాయ నమః ఓం నింద్యాయ నమః

ఓం వందనీయాయ నమః ఓం ధీరాయ నమః ఓం దివ్యదేహాయ నమః ఓం దీనార్తి హరణాయ నమః

ఓం దైన్య నాశకరాయ నమః ఓం ఆర్యజనగణణ్యాయ నమః ఓం క్రూరాయ నమః

ఓం క్రూరచేష్టాయ నమః ఓం కామక్రోధకరాయ నమః ఓం కళత్రపుత్రశత్రుత్వ కారణాయ నమః

ఓం పరిపోషితభక్తాయ నమః ఓం భక్త సంఘమనోభీష్ట ఫలదాయ నమః ఓం శ్రీమచ్ఛనైశ్చరాయ నమః

**శుక్రమహర్దశలో చేయవలసిన దానములు**

1. శని మహర్దశలో శని అంతర్దశలో నువ్వులు దానము చేయండి.

2. శని మహర్దశలో రవి అంతర్దశలో గుమ్మడికాయపై యధాశక్తి బంగారంతో దానం చేయండి.

3. శని మహర్దశలోచంద్రుని అంతర్దశలో తెల్లని ఆవును దానము చేయండి.

4. శని మహర్దశలో కుజుడు అంతర్దశలో దున్నను దానము చేయండి.

5. శని మహర్దశలో బుధుడు అంతర్దశలో దున్నను దానము చేయండి.

6. శని మహర్దశలో గురుడు అంతర్దశలో బంగారు మేకను దానము చేయండి

7. శని మహర్దశలో శుక్రుడు అంతర్దశలో నల్ల మేక, నువ్వులు, ఇనుము, లవణం, నూనెను దానము చేయండి

8. శని మహర్దశలో రాహువు అంతర్దశలో సీసమును దానము చేయండి

9. శని మహర్దశలో కేతువు అంతర్దశలో బంగారం, నువ్వులు దానము చేయండి

వివిధ గ్రహాల శని అంతర్దశలో చేయవలసిన దానములు:

1. రవి మహర్దశలో మేకను దానం చేయండి.

2. చంద్రుని మహర్దశలో శని అంతర్దశలో దున్నను దానం చేయండి.

3. కుజుడు మహర్దశలో శని అంతర్దశలో నువ్వుల పిండిని దానం చేయండి.

4. బుధుని మహర్దశలో శని అంతర్దశలో దున్నను దానం చేయండి.

5. గురుని మహర్దశలో శని అంతర్దశలో నల్లమేకను దానం చేయండి.

6. శుక్రుని మహర్దశలో శని అంతర్దశలో దున్నను దానం చేయండి.

7. రాహువు మహర్దశలో శని అంతర్దశలో నల్లమేకను దానం చేయండి.

8. కేతు మహర్దశలో శని అంతర్దశలో యమప్రీతికు దున్నను దానం చేయండి. గమనిక: కొన్ని వస్తువులు దొరకనప్పుడు వాటికి మారుగా ధనమిచ్చుటకన్నా ఆ వస్తువు ఆకారంలో వెండితో ప్రతిమ చేయించి దక్షిణతో ధారపోయండి.

**శని దోషం – పరిహారం – శాంతులు**

1. ప్రతిరోజు మధ్యాహ్నం కాకులకు బెల్లంతో కలిపిన నల్లనువ్వులు పెట్టాలి.

2. ఒక స్టీలు పాత్రలో నల్లనువ్వులు, ఉప్పు, మేకు, నల్లదారం ఉండ, నువ్వుల నూనె, నల్లబొగ్గు, నల్లని వస్త్రమును దానం చేయండి

3. శనిగ్రహ జపం చేయించి బ్రాహ్మణుకి శక్తిమేరకు దానం చేయండి.

4. జాతినీలంఎడమచేతి మధ్య వెలికి వెండితో చేయించి శనివారం ఉదయం 6 గంటలకు ధరించండి. 1.25కే.జీ ల నల్ల నువ్వులు దానం చేయండి

5. నవగ్రహములలో శని విగ్రహమునకు నువ్వుల నూనెతో తైలాభిషేకము చేసి స్టీలు ప్రమిదలో 19 నల్ల వత్తులతో దీపారాధన చేసి నలుపు వస్త్రములు దానం చేయండి.

6. 40 రోజులు నవగ్రహ ప్రదక్షిణాలు చేసి చివరి రోజున శని పూజ, తైలాభిషేకం చేసి స్తోత్ర పారాయణం చేయండి.

7. నీలమేఘ వర్ణం గల పుష్పములు, నల్ల వస్త్రములు సమర్పించి దానం చేయండి

8. మండలపూజ, అయ్యప్పదీక్ష (మకరజ్యోతి దర్శనం) ద్వారా శని అనుగ్రహ పాత్రులు కండి.

9. 19సార్లు శని తైలాభిషేకం చేయించి నువ్వులు దానం చేయండి ప్రతిరోజు శని శ్లోకం 19 సార్లు పఠించండి.

10. శని ధ్యాన శ్లోకాన్ని రోజుకు' 190 మార్లు చొప్పున 190 రోజులు పారాయణ చేయండి.

11. శని గాయత్రి మంత్రంను 19 శనివారములు 190 మార్లు పారాయణం చేయండి.

12. శని గాయత్రి మంత్రంను 40 రోజులలో 19000 మార్లు జపం చేయండి.

13. 19 శనివారం నవగ్రహాలకు 190 ప్రదక్షిణాలు చేసి 1.25కే.జీ. నువ్వులు దానం చేయండి.

14. మందపల్లిలోని శనేశ్వరుని దేవస్థానంకు ఒక శనివారం లేదా శనిత్రయోదశి నాడు దర్శించి తైలాభిషేకం చేయించండి.

15. శనివారం రోజున నువుండలు, నువ్వూ జీడీలు పేదలకు సాధువులకు పంచి పెట్టండి.

16. 19 శనివారంలు ఉపవాసం ఉండి చివరి శనివారం ఈశ్వరునికి అభిషేకం మరియు శని అష్టోత్తర పూజ చేయవలెను

17. తమిళనాడులో తిరునళ్ళూరు దేవస్థానంను దర్శించి శని హోమం చేయండి.

18. షిర్డీ పుణ్యస్థలందగ్గరలో శని శింగణాపూర్ దర్శించి స్వయంగా తైలాభిషేకం చేయండి.

19. పశ్చిమ గోదావరి జిల్లాలోని పాలకొల్లులోని క్షీర రామలింగేశ్వరుని దేవాలయంలోని శని ప్రత్యేక దేవాలయం దర్శించితైలాభిషేకం చేయండి.

**ఏలినాటి శనికి శాంతి మార్గములు**

1. శనీశ్వరుడు ప్రతి రాశిలో 2 ½ సంవత్సరాలు సంచరిస్తాడు, అలా మూడు రాసులలో శని గోచార రీత్యా 12, 1, 2 స్థానంలో 7 ½ సంవత్సరాలు సంచరించే కాలంను ఏలినాటి శని అంటారు. శని చతుర్ధ స్థానంలో గోచారరీత్యావున్నచో అర్ధాష్టము శని అని, అష్టమ స్థానంలో వున్నచో అష్టమ శని అని అంటారు. ఒక వ్యక్తి జీవితంలో 7 ½ సంవత్సరాలు ఏలినాటి శని మూడుసార్లు వస్తుంది. మొదటి దానిని మంగు శని అని, రెండవది పొంగు శని అని, మూడవ దానిని మరణ శని అని అంటారు. 1. షిర్డిలోని ద్వారకామాయి ధుని యందు నల్లనువ్వులు, కొబ్బరు కాయలు సమర్పించండి.

2. శనిదోష నివృత్తికి నలమహారాజు చరిత్రను పారాయణ చేయండి.

3. దగ్గరలో ఉన్న శ్రీసాయి దేవాలయానికి వెళ్ళి ధునిలోని నల్లనువ్వులు, నవధాన్యాలు వేసి 9 మార్లు ప్రదక్షిణాలు చేయండి. ఇలా 19 శనివారములు చేయండి.

4. శివపంచాక్షరీ మంత్రాన్ని జపించుటగాని, అభిషేకం కాని చేయండి.

5. శనివారం నాడు ఆంజనేయస్వామి, శివాలయం, శ్రీకృష్ణ ఆలయాల్లో ప్రసాదములు పంచిపెట్టండి. అన్నదానం చేయండి.

6. శనివారం నూనెలు, నూనె వస్తువులు కొనకూడదు. నల్ల ఆవులకు, నల్ల కుక్కలకు ఆహారం పెట్టినచో మంచిది.

7. శనిత్రయోదశి రోజున శనికి తైలాభిషేకం చేయండి.

8. ప్రతి శనివారం ఒంటికి నువ్వుల నూనె రాసుకుని, గంట తర్వాత తలస్నానం చేయండి.

9. ప్రవహించే నీటిలో నల్ల నువ్వుల నూనె, బొగ్గులు, మేకులు, నవధాన్యాలు కలపండి.

10. శనివారం ఉదయం అన్నం ముద్దలో నువ్వులనూనె కలిపి నైవేద్యం చేసి కొద్దిగా తిని, ఎవరూ తొక్కని ప్రదేశములో వదిలి వేయాలి. ఇలా శనివారాలు చేయాలి.

11. మయూరి నీలం కుడిచేతి మధ్య వేలుకి ధరించండి.

12. శనివారం 19 సంఖ్య వచ్చునట్లుగా దక్షిణ సమర్పించండి.

13. శ్రావణమాసంలో 19 రోజులు దీక్ష, శని తైలాభిషేకం చేస్తే చాలా మంచిది.

14. తీరికలేనివారు కనీసం శని శ్లోకం 19 మార్లుగాని శని మంత్రం 190మార్లు పారాయణ చేయండి.

15. మీ దగ్గరలో ఉన్న శివాలయం/ ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్ళి ప్రతి ఆదివారం ఉదయం 6 గంటలనుండి 7 గంటల వరకూ 190 ప్రదక్షిణలు చేయండి.

16. తూర్పుగోదావరి జిల్లాలోని పెద్దాపురం మరగిరి పాండవుల మెట్టపైన వున్న శనీశ్వర ఆలయం దర్శించి తైలాభిషేకం జరపండి. శనీశ్వర కళ్యాణం దర్శించుకుంటే మంచిది.